# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం28 నవంబర్2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## రైతులకు గుడ్ న్యూస్..



### పాలమూరు సభ ద్వారా రూ.3వేల కోట్ల రుణమాఫీ!

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో ఎక్కడా లేని విధంగా 18 వేల కోట్లు రైతుకు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. పాలమూరు సభ ద్వారా మరో రూ.3 వేల కోట్లు ఇవ్వబోతున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడారు. షాద్ నగర్ మార్కెట్‌లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చారు. కొందుర్గు మండలానికి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఆర్‌ఆర్‌ఆర్(రీజినల్ రింగ్ రోడ్) వస్తే షాద్ నగర్ భూములు బంగారమే అని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. త్వరలో పాలమూరు జిల్లాల్లో జరిగే రైతు పండుగను పురస్కరించుకొని వివిధ కారణాల చేత రుణమాఫీ అందని రైతాంగానికి 3,000 కోట్ల రూపాయలను పంపిణీ చేయబోతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్‌లో 30న రైతు సభ నిర్వహించబోతున్నామని తెలిపారు.

## వారికి సంక్షేమ పథకాలు కట్




ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. గంజాయి సాగు చేసేవారికి విక్రయించే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను కట్ చేస్తామని తెలిపారు.గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ఏర్పాటైన మంత్రుల ఉప సంఘం ఈరోజు సచివాలయంలో సమావేశమయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ను ఈగల్ గా పేరు మారుస్తూ ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈగల్ అంటే ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ వర్ లా ఎన్ ఫోర్స్ మెంట్ గా మార్చారు. గంజాయి సాగు గుర్తించి ధ్వంసం చేయడానికి డ్రోన్లను వినియోగించాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.డ్రగ్స్ దుష్పరిణామాలపై పాఠ్యాంశం రూపొందించి విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు కట్ చేయాలని కమిటీ సూచించింది. పంజాబ్ లో డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధ్యయనం చేయాలని, ఇన్ ఫ్లూయెన్సర్స్ తో అవగాహన కల్పించాలని సమావేశాల్లో నిర్ణయించారు. గిరిజనులు గంజాయి పండించకుండా అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ ఆకే రవికృష్ణ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అదానీని జైల్లో వేయాల్సిందే



ప్రజా గొంతుక డెస్క్ పార్లమెంటు శీతాకాల సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభం కాగా మళ్లీ అదానీ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఆయనపై అమెరికాలో నమోదైన కేసుల వ్యవహారంపై చర్చలు జరపాలని విపక్షాలు డిమాండ్ చేయడంలో ఉభయ సభల్లో అంతరాయం ఏర్పడింది.దీనిపై చర్చించాలని కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. దీంతో లోక్‌సభ ప్రారంభమైన కాసేపటికే మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభను కూడా ఛైర్మన్ జగదీప్ ధన?డ్ 11.30 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత ఉభయ సభలు ప్రారంభమైనప్పటికీ మళ్లీ గందరగోళం నెలకొంది. పరిస్థితులు కంట్రోల్ కాకపోవడంతో సమావేశాలు మళ్లీ రేపటికి వాయిదా పడ్డాయి.పార్లమెంటు సమావేశాల్లో భాగంగా విపక్ష నేత రాహుల్ గాంధీ మీడియాతో పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీని అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. కేవలం చిన్న ఆరోపణలు వస్తేనే ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారని.. వేల కోట్ల రూపాయల స్కామ్ వ్యవహారంలో అదానీని జైల్లో పెట్టాల్సిందేనని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం ఆయనను పదే పదే రక్షిస్తోందంటూ విమర్శలు గుప్పించారు.మరోవైపు రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కూడా కౌంటర్ ఇచ్చింది. జార్జి సోరోస్ స్క్రిప్ట్ ఇక్కడ అమలు చేస్తున్నారని బదులిచ్చింది. ప్రముఖ బిలియనీర్ అయిన జార్జ్ సోరోస్, రాక్ఫెల్లర్స్ బ్రదర్స్వంటి వారితో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్.. పరిశోధనాత్మక కథనాలు అందిస్తుంటోంది. గతంలో కూడా అదానీ గ్రూప్పై ఓ సంచలన కథనం వెలువరించింది

## కొనసాగుతున్న “మహా” సస్పెన్స్..

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్సీపీ అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే శివసేనల “మహాయుతి” కూటమి సంచలన విజయం సాధించింది. 288 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏకంగా 233 సీట్లను గెలిచింది. విజయం సాధించిన నాలుగు రోజులైనప్పటికీ, మహారాష్ట్రకు కాబోయే కొత్త సీఎం ఎవరనేదానిపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. సీఎం రేసులో దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు ఏక్‌నాథ్ షిండే ఉన్నారు. సీఎం పదవిపై దేవేంద్ర ఫడ్నవీస్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.మూడు పార్టీలు ఇంకా నిర్ణయం తీసుకుంటున్నాయని, త్వరలోనే సమాధానం చెబుతామని ఆయన చెప్పారు.





## 280 కి.మీ వేగంతో హైస్పీడ్ రైళ్లు

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో త్వరలో హైస్పీడ్ రైళ్లు రాబోతున్నాయి. దీనికి సంబంధించిన పనులు ఇప్పటికే మొదలయ్యాయి.గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా వీటిని తీర్చిదిద్దుతున్నారు. బీఈఎంఎల్‌తో కలిసి చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైళ్ల డిజైన్, తయారీ కొనసాగుతోందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భాజపా ఎంపీ సుధీర్ గుప్తా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.వందేభారత్ రైళ్లు విజయవంతం అయిన నేపథ్యంలో మేకిన్ ఇండియా స్ఫూర్తితో హైస్పీడ్ రైళ్ల తయారీ చేపట్టినట్లు వైష్ణవ్ తెలిపారు. ఇందుకోసం ఒక్కో కార్‌కు (బోగీ) ట్యాక్సులు మినహాయించి రూ.28 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. ఇతర బోగీలతో పోలిస్తే ఈ ఖర్చు ఎక్కువని పేర్కొన్నారు. అయితే, హైస్పీడ్ రైళ్ల సెట్ల తయారీ సంక్లిష్టమని, సాంకేతిక అంశాలు ఇందులో ముడిపడి ఉంటాయని పేర్కొన్నారు.సాధారణ రైళ్లతో పోలిస్తే వీటి ఏరోడైనమిక్ భిన్నంగా ఉంటాయని వైష్ణవ్ చెప్పారు. గాలి చొచ్చుకోవడానికి వీల్లేకుండా బాడీ ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం అన్నీ చైర్ కార్సే ఉంటాయని చెప్పారు. అత్యాధునిక ఫీచర్లు ఉంటాయని పేర్కొన్నారు. ఆటోమేటిక్ డోర్స్, బోగీకి బోగీకి మధ్య అనుసంధానం, బయటి వాతావరణానికి అనుగుణంగా బోగీ లోపలి పరిస్థితులు, సీసీటీవీ, మొబైల్ ఛార్జింగ్ సదుపాయం, ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉంటాయని పేర్కొన్నారు. డిజైన్ పూర్తయ్యాక ప్రాజెక్ట్ పూర్తికి అయ్యే వ్యయంపై ఓ అవగాహన వస్తుందని వైష్ణవ్ తెలిపారు.



## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట

ప్రజా గొంతుక డెస్క్ రష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, పాఠశాలల్లో నెలకొన్న దుస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు.నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు పరిశీలించనున్నారని తెలిపారు.గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని.. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ముఖ్యమంత్రివిద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేదని.. ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని విమర్శించారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని అన్నారు.

## నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: నల్లగొండ :27



నల్లగొండ జిల్లా నల్గొండ పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి 11 నుండి తెల్లవారుజామున వరకు వీధుల్లో తిరుగుతున్న యువతను అదుపులోకి తీసుకొని ఆపరేషన్ సుపుత్ర కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలను 45 సెల్ ఫోన్స్ ఒక ఆటో సీట్ చేశారు పదిమందిని డ్రంక్ అండ్ డ్రైవ్ లో అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐలు ఏమిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, డానియల్ కుమార్, ఎస్సైలు సైదాబాబు, నాగరాజు,శంకర్ సురేష్,సైదులు తదితరులున్నారు

## కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ని కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



బుధవారం ఢిల్లీలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కారిణి పలు అభివృద్ధి పనులపై మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించినారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు , రాష్ట్రంలో రోడ్డు సదుపాయాలు మెరుగుపరచడం, కొత్త రోడ్డు నిర్మాణాలు, తెలంగాణలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు,రవాణా సంబంధిత అనేక ప్రాజెక్టుల వేగవంతమైన అనుమతులు పై చర్చించారు. దీనికిసానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ..కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కేంద్ర రవాణా శాఖ మంత్రిని కలవడం పై తెలంగాణలో రవాణా రంగ సంస్థ మరింత అభివృద్ధి చేసుకోవడానికి వీలుగా ఒక కొత్త దిశకు మార్గం అవుతుంది. అని పేర్కొన్నారు

## మహా సంకల్ప పాదయాత్రను విజయవంతం చేయండి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:27

ఈరోజు మరియు రేపు కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరగబోయే మహా సంకల్ప పాదయాత్రకు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం వద్ద 1969 ఉద్యమకారులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు ఇట్టి యాత్రకు రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారు

## శివంపేట ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న మధుకర్ రెడ్డి.

శివంపేట ప్రజా గుంతక న్యూస్, నవంబర్ 27:




మెదక్ జిల్లా. శివంపేట మండల నూతన ఎస్సైగా మధుకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన మహిపాల్ రెడ్డిని ఎస్పీ వఆర్ కు బదిలీ చేయగా, సిద్దిపేటలో విఆర్ లో ఉన్న మధుకర్ రెడ్డిని శివంపేట ఎస్సైగా బదిలీ చేశారు. బుధవారం ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న మధుకర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.

## బి.సి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ చేపట్టిన బహిరంగ విచారణ కార్యక్రమంలో పాల్గొన్న

మాంగ్ కులం తరపున మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-




తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా,విద్యా పరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనంలో భాగంగా బి.సి కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు చేపట్టిన బహిరంగ విచారణలో మాంగ్ కులం తరపున మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ హాజరయ్యారు. కులం పత్రం పొందుటలో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా మాంగ్ సమాజ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను, కులం,అస్థిత్వం మొదలగు విషయాలను వివరంగా కమిషన్ కీ చెప్పడం జరిగిందన్నారు.అలాగే మాంగ్ సమాజ్ తెలంగాణ బ్రోచర్ ను కూడా వారికీ అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన బి.సి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ మాంగ్ సమాజ్ ప్రజలు ఎదుర్కొంటున్న కులం పత్రం సమస్యను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్ళి, పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకొంటానని చెప్పడం జరిగిందని మాంగ్ కులం తరపున మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ అన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గారి 134 వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించండి పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ మరియు ప్రజా సంఘాల పిలుపు




ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఖిలా వరంగల్ మండల కేంద్రం స్థానిక రంగశాయిపేట, శంభునిపేట జంక్షన్ లో రేపు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 134 వ వర్ధంతిని పురస్కరించుకొని గోడ పోస్టర్లను ఆవిష్కరణ చేయడం జరిగినది. రేపు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, విద్యార్థి ఉద్యమ నేత కే యూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లిగద్దల కుమారస్వామి, బీ ఆర్ ఎస్ రైతు బంధు మండల అధ్యక్షులు తరగల ప్రసాద్, ఎం ట్వంటీ వన్ నాయకులు మైదం సంజీవ, నీలం సంజీవ, ట్రేడ్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి సలావుద్దీన్, ఎండీ కుతుబుద్దీన్, బీ ఆర్ ఎస్ రైతుబంధు నాయకుడు తరగల ప్రసాద్, ఎండీ గౌష్, ఎండీ వలి, పోలేపాక సందీప్, తాటికాయల కృష్ణంరాజు, అర్జున్, బొట్ల రమేష్, ఐతమ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.


## శివంపేట గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 27:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయమును సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసినీ రెడ్డి, గ్రంథాలయంలో విద్యార్థులకు,యువతకు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని గ్రంథాలయ కార్యాలయ ఉద్యోగిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని పోటీ పరీక్షల కోసం ప్రత్యేకమైన పుస్తకాలను అందుబాటులోకి తెస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, షేక్ అలీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన బండారి గంగాధర్.




శివంపేట. ప్రజా గొంతుకు న్యూస్, నవంబర్ 27:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,లింగోజిగూడ తండా కు చెందిన గోప్య నాయక్ కూతురు వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత,బీసీ నాయకులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్,బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, అరవింద్ నాయక్ నాజం నాయక్, అమృ నాయక్,రాజు నాయక్, బిఖ్య నాయక్,గేమ్ నాయక్,వెంకట గౌడ్, బ్రాహ్మణపల్లి కుమ్మరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సుదర్శన హెూమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 27:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, సికిందలాపూర్ కొండపై స్వయంభు శ్రీలక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలో కార్తీకమాసం బుధవారం స్వామివారి జన్మ చిత్తా నక్షత్రం సందర్భంగా శ్రీ సుదర్శన హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శశిధర్, జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి, సముద్రాల నరసింహచార్యులు, పవన్,ఆలయ అర్చకులు ధనంజయ శర్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా సర్వే సమాచార నమోదు జరగాలి: బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

సర్వే డేటా నమోదు తీరు పరిశీలన.... ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా జిడబ్ల్యూఎంసి లో పక్కాగా సర్వే సమాచార నమోదు జరగాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మెప్మా సమావేశ మందిరంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా నమోదు తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తమ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాచారం లో ఎలాంటి పొరపాట్ల కు ఆస్కారం లేకుండా జరగడానికి ఎన్యుమరేటర్లు ఆపరేటర్లు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారని ఈ మొత్తం అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు పన్నుల అధికారి తో పాటు సూపర్ వైజర్ లు పర్యవేక్షిస్తారని ఒక్కో దరఖాస్తు డేటా నమోదు చేయడానికి కనీసం 10 నిమిషాల సమయం పడుతుందని నెట్ వర్క్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తొలి రెండు రోజులు డేటా నమోదు మందకొడిగా కొనసాగినా తరువాత పుంజుకుంటుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేసి నగర పరిధి లో డేటా నమోదుకు బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు వివిధ ప్రైవేటు కళాశాలల్లో కుడా డేటా నమోదు.

## నాగమయ్య గుడి పార్కింగ్ టెండర్ విషయంలో దేవదాయ శాఖ అధికారులు చర్య తీసుకోవాలి



నాగమయ్య గుడి టెండర్ ప్రక్రియ ప్రకారం జరిపించాలి: 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకొట్ల యాకుబ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

వరంగల్ జిల్లా ఉర్సు 41 వ డివిజన్ లోని ప్రసిద్ధిగాంచిన నాగమయ్య గుడి నిత్యం భక్తులతో ఎల్లప్పుడూ కోలాహలంగా ఉండే గుడి అయితే గత 20 సంవత్సరాల నుండి వాహనాల పార్కింగ్ ఒక్కరికే ఇయ్యడం విశేషం అయితే ఇందులో పాలకవర్గం చేతివాటం చూపించిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు దీనికి సంబంధించిన బహిరంగ వేలం దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేయాల్సి ఉంటుంది కానీ ఎలాంటి వేలం లేకుండా కేవలం ఒకరికి వాహనాల పార్కింగ్ టెండరు ఇవ్వడం జరిగింది.ఆ ఒక్కరు ఎవరంటే ఒక ప్రముఖ వ్యాపారవేత్త ఆయన పలుకుబడితోని తన బినామీ పేరు పైన గత 20 సంవత్సరాలుగా ఎలాంటి టెండర్ లేకుండా వాహనాల పార్కింగ్ ఒక్కని పర్యవేక్షణలో జరుగుతుంది.కావున ఇప్పటికైనా నాగమయ్య గుడి పార్కింగ్ టెండర్ విషయంలో దేవదయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.వాహనాల పార్కింగ్ టెండర్ ప్రక్రియ ప్రకారం జరిపించాలని 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకోట్ల యాకూబ్ కోరారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్ అనిల్ కుమార్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇటీవల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా పెద్దమ్మ ఆలయం ఏర్పాటు చేయగా గాజుల సురేష్ మల్లీశ్వరి దంపతులు విగ్రహ దాతలుగా చేయగా ఆలయ ఉత్సవాల్లో భాగంగా పెద్దమ్మతల్లి కి బుధవారం నాడు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బైండ్లోళ్ల విన్యాసాల మధ్య ఊరేగింపు సాగింది. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్దలు గ్రామస్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# ప్రతిభ జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం




రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఉత్తర్వుల ప్రకారం ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రతిభ జూనియర్ కళాశాల మంచిర్యాల్ లోని విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ. ప్రస్తుత జీవనవిధానంలో సెల్ ఫోన్ వినియోగం చాలా పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. సోషల్ మీడియా లో కూడా, జి.మెయిల్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుంటన్నారు దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏ.పీ.కే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ ను మంచికి ఉపయోగించుకోవాలి, ఇంకా పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నేను విద్యార్థి విద్యార్థినులకు సూచించేదేమిటంటే మీ సెల్ లోని ప్రొఫైల్ లో ఫోటోస్, డిపి లు ఇంకా మీ వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పద్దు. పొరపాటున ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా గూగుల్ లోకి వెళ్ళి %ఞఞఞ.ఎఎవతీఎతీఅఎవ.ష్రశీజ.అఅ% పోర్టల్ ద్వారా కూడా పిర్యాదు చేయవచ్చని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆట్టేము శంకర్, వెంకటేష్ , కుమార్, మహిళా కానిస్టేబుల్ మౌనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మార్కెట్ చైర్మన్ గంటసంజీవరెడ్డిచేయూత

ప్రజా గొంతుక/ కేసముద్రం నవంబర్/ 27



కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 100 రోజులపాటు నిర్వహించే ప్రత్యేక తరగతుల సమయంలో సాయంత్రం పూట స్నాక్స్ సమకూర్చి మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి విద్యార్థులకు చేయూతగా నిలిచారు. పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రత్యేకంగా వందరోజుల పాటు పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తరగతులు బోధిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం పూట ఆకలితో విద్యార్థులు అలమటించకుండా ఉండేందుకు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పదివేల రూపాయల తో ప్రతిరోజు స్నాక్స్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లను అందజేశారు. గత విద్యా సంవత్సరంలో కూడా గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహించిన సంజీవరెడ్డి విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పదో తరగతిలో ఉన్నతమైన ఫలితాలు సాధించి జిల్లా వ్యాప్తంగా కలవల ఉన్నత పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బండారు నరేందర్, ఉపాధ్యాయులు యాకాంబరం, సదానందం, శంకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గండి శీను, మాజీ ఉప సర్పంచ్ పెద్దగాని రవి తదితరులు పాల్గొన్నారు.

# పోటు ప్రసాద్'కు సిపిఐ భద్రాద్రి జిల్లా సమితిఘన నివాళి

## కన్నీరుపెట్టిన కూనంనేనిశోకసంద్రంలో సిపిఐ శ్రేణులు 29న ఖమ్మంలో ప్రసాద్ అంత్యక్రియలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటుతో బుధవారం ఉదయం మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్ భవన్'లో ఉంచారు. మృతదేహాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళు లర్పించారు, ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఎస్ డి సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించిఘన నివాళులర్పించారు. విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురిచేసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మంలో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలిరావాలని కోరారు.

# విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న మధ్యాహ్న భోజన పథకం

## నాణ్యమైన ఆహారం అందించకుంటే ఆందోళన తప్పదు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల పాలిట మధ్యాహ్న భోజనం శాపంగా మారుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం వసుదలపై హుజురాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆయన మాట్లాడారు. గడిచిన వారం రోజుల నుంచి గురుకులాలతో పాటు మధ్యాహ్న భోజనం తో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10 తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని పాఠశాల నిర్లక్ష్యంతోనే మరణించిందని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేలు వెచ్చించి వారికి నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని కూడా హైకోర్టు మొట్టికాయలు వేసిన మార్పు రావడంలేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం దళితులు, బీసీలు ఉంటారని ప్రభుత్వంపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలు చేర్పిస్తే ఇలా చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం సరిగా లేదని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు కూడా స్వయంగా చూపించమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలపై నివేదిక తీసుకొని వెంటనే నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాస్ ఆడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల హైదరాబాద్ ఎన్ హెచ్ ఎం కార్యాలయం ముందు నిరసన

నేషనల్ హెల్త్ మిషన్ (%చీనవీ%) పనిచేయుచున్న కాంట్రాక్ట్ %ం% ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోఠి ఎన్హెచ్ఎం కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన ఎన్హెచ్ఎం ఉద్యోగులు ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




గ్రామీణ స్థాయిలో పేదలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్హెచ్ఎంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పనికి తగిన జీతం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. నర్సింహ విమర్శించారు.కోఠిలోని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ క్యాడర్ల ఉద్యోగులతో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం. నరసింహ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఎన్ హెచ్ ఎం వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు సుప్రీమ్ కోర్టు తీర్పు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉండగా 10 సంవత్సరాలుగా ఆ విధానాలకు పాతాలోనికి తొక్కేశాన గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మండిపడ్డారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు పెంచాలని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డు ,హెల్త్ ఇన్సూరెన్స్,మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, 7 నెలల పి.ఆర్.సి బకాయిలు గత ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగుల బాలసుబ్రహ్మణ్యం,సరికొండ సురేష్ గౌడ్, జనగాం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఎన్.శ్రీనివాస్,గౌరీ,చంద్రకళ గౌసుద్దీన్,సతీష్ కుమార్,సిద్దు,శంకర్ నాయక్,లక్ష్మి,బాలు,సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లిన ఉద్యమకారులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడ వరకు రాష్ట్ర కన్వీనర్ , జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తెలిపారు మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం మరియు పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రులకు , ఎంపీలకు ,ఎమ్మెల్యేలకు ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు పలుకున్నారు అని రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూనె రాజేశం , గోవుల రాజిరెడ్డి , విజయ్ కుమార్ , బింగి రాజు కట్ల ప్రతాప్ , కల్వల తిరుపతి , శేనం చేరాలు , మేరా శంకరయ్య , పత్తి తిరుపతి రెడ్డి , కందుల సదా శివు , పలకల నరసింహారెడ్డి , మద్దల సంజీవ్ , బండారి సుధాకర్ , సతీష్ రవి , మారం మల్లేశం , మూల మల్లేశం , ఖాదర్ పాషా , చంద్రకల , లలిత ఠాగూర్ , అక్కపాక లక్ష్మి , బండారు చంద్రయ్య , జాడి జంపయ్య , తెలంగాణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు పేపర్ బాయ్. నేడు డాక్టరేట్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



కృషి, పట్టుదల, అకుంఠిత దీక్ష ఉంటే సాదించ లేనిది ఏదిలేదని నిరుపించారు ఓ పేదింటి విద్యకుసుమం చదువులొ రాణించి ఆత్మవిశ్వాసమే ఆయుధంగా మలుచుకొని డాక్టరేట్ సాదించిన ఘనత శ్రీరామ్ కే దక్కింది. మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన ద్రైద రంగారెడ్డి సరోజన దంపతుల కుమారుడు ద్రైద శ్రీరామ్ 1996-97 సంవత్సరంలో పదవ తరగతి చదివినాడు.వాణిజ్య విభాగంలో ఆచార్య డి. రవీంద్రనాథ్ సోలొమన్ పర్యవేక్షణలో ఈగల్స్ మోడలును ఉపయోగించి భారతదేశంలోని ఎన్నిక చేయబడిన ప్రభుత్వ మరియు ప్రైవేటు బ్యాంకుల ఆర్థిక ఫలితాల విశ్లేషణపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకుగాను డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం డీన్ ఆచార్యఇ.ఆనంద్ పవార్ మరియు ఆచార్య కిరణ్మయి శ్రీరాంను అభినందించారు. నల్లగొండ జిల్లా మారుమూల పల్లెనుండి పట్నం వచ్చి ఈనాడు సంస్థలో పేపర్ భాయ్గా ప్రయాణం మొదలు పెట్టి పీహెచ్ దాకా వెళ్లినందుకు అసోసియేట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న శ్రీరామ్ ద్రైద ను బద్రుకా కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. మోహన్ కుమార్, డైరెక్టర్ ఆచార్య అభిరామ కృష్ణ, సెక్రటరీ శ్రీకిషన్ బద్రుక, అధ్యాపకులు గ్రామస్తులు, మిత్రులు అభినందించారు

# కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి మండలంలో అప్పన్న పేట గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100% కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి గౌరీశంకర్ గౌడ్ దశదిన కర్మలో కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత బుడ్డా లింగంగౌడ్ తనయుడు స్థానిక కార్పొరేటర్ బుడ్డా విజయ శేఖర్ గౌడ్ సోదరులు బుడ్డా గౌరీ శంకర్ గౌడ్ దశదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని చింతల్ చంద్ర నగర్ లోని వారి నివాసంలో జరిగిన కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని బుడ్డా గౌరీశంకర్ గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం బుడ్డా గౌరీశంకర్ గౌడ్ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ ఘంటసాల రాష్ట్రస్థాయి పాటల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల 102 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా బాల భవన్ ప్రాంగణంలో డిసెంబర్ 1 2024 ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వేదిక అధ్యక్షులు జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు మరియు సామాజికవేత్త ప్రధాన కార్యదర్శి గుండా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పాటల పోటీల కరపత్రాన్ని మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మరియు వేదిక నిర్వాహకులు ఈరోజు ఆవిష్కరించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 4వ తేదీన ఘంటసాల 102 వ జయంతి సభా వేదిక కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ తృతీయ నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

## ప్రజా పోరాటాల నాయకుడికి ఘన నివాళి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



ప్రజా పోరాటాల నాయకుడు, రైతాంగ భూ సమస్యలపై ఉద్యమించి, తన సొంత భూమిలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచిన నిస్వార్థ ప్రజా నాయకుడు కామ్రేడ్ మందపాటి అనంత జయరాం రెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా బుధవారం తూరుబాక గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద సిపిఐ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ నాయకుడిగా ఈ ప్రాంత ప్రజలకు అనంత జయరాం రెడ్డి సుపరిచితుడని, ఆయన పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ప్రజల పక్షాన పోరాడాలని, అదే జయరాం రెడ్డికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందపాటి సుధాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, లింగయ్య, సిపిఐ నాయకులు అంజిరెడ్డి, సర్పంచ్ చందు, బొల్లోజు వేణు, రాచకొండ సురేష్, గంధం రామకృష్ణ, అన్నం వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన కందుకూరు బీఆర్ఎస్ నాయకులు.

ఉద్యమకారులను గులాబీ నేతలు నట్టేట ముంచారు.హస్తం పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్. ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోకాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి పలువురు ఉద్యమకారులు హస్తం గూటికి చేరారు. వారికి మూడు రంగుల కండువాలు కప్పి పార్టీలోకి కిచ్చెన్న ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... యావత్ తెలంగాణ సమాజాన్ని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేధావులను సైతం నట్టేట ముంచి గద్దెనెక్కి... తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తమకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతారని ఆశాభావం వ్యక్తం చేశారు ఉద్యమకారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్, నర్సింహాచారి సహా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన రమేష్ చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహా, బాషాగౌడ్, గడిగ రవి, జంగయ్య సహా పలువురు కండువాలు కప్పుకున్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్సై మహేందర్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు నెక్కొండలోని హరిచంద్ర నాయక్ తండ జాటోత్ రవి తన ఇంట్లో గుడుంబా తయారు చేస్తుండగా అతని దగ్గర 20 లీటర్ల గుడుంబా స్వాధీనపరచుకొని 400 లీటర్ల పానకం ధ్వంసం చేశారు గుడుంబా స్వాధీనపరచుకొని జాటో రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

## సాంకేతిక పరిజ్ఞానంతో సెల్ ఫోన్ల స్వాధీనం...



సెల్ ఫోన్ బాధితులకు అప్పగింత. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి.
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సుమారు 50 ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఫోన్లు తిరిగి బాధితులందరికీఅందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ సెల్ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగిలించిన ఫోన్లతో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే ఆస్కారం ఉంటుందని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటా ను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ఫోన్ బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పాటవ పరీక్షను విజయవంతం చేయండి



గంటెల ఝాన్సీ.ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండల గణిత టాలెంట్ టెస్ట్ కన్వీనర్ ఝాన్సీ రాణి. జిల్లా గణిత ఫోరం (టి ఎం ఎఫ్ ) ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు నవంబర్ 29న జరగబోయే గణిత ప్రతిభాపాటవ పరీక్షను విజయవంతం చేయాలని బోనకల్లు ఉన్నత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న లిటాలెంట్ టెస్ట్ బోనకల్ మండల కన్వీనర్ గంటెల ఝాన్సీ మరియు మండల అధ్యక్షులు నరసింహాచార్యులు కోరారు.బోనకల్ మండలంలోని అన్ని ప్రభుత్వ, గురుకుల పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులలో మీడియంకు ముగ్గురు చొప్పున ఎంపిక చేసి 29.11.2024శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు బోనకల్ ఉన్నత పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేసారు .

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర సహకార సంఘాల అసోసియేషన్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్, మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు మారినేని రవీందర్ రావు జన్మదినాన్ని నమస్కరించుకొని శాలువాతో సత్కరించి బోకే అందజేసిన రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడం సురేష్ , వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అలుగునూరి వెంకటయ్య ,కోశాధికారి రమణాచారి వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు

## మీ నిర్లక్ష్యంతో ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి..



కాంగ్రెస్ ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి ధ్వజం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్

వాంకిడి గురుకులంలో ఫుడ్ పాయిజన్ వల్ల బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహా ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఆదివాసీ మహిళా ఎమ్మెల్యే మీద నోరు జారిన సబ్ కలెక్టర్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి, పది రోజులు కూడా గడవలేదు.. మళ్లీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడం విషాదకరమని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మాగనూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించడానికి వెళ్తారనే నెపంతో మక్తల్ మాజీ ఎమ్మెల్యేతో పాటు, బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంచెం కూడా మానవత్వం లేని విధంగా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధ కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవ్వాలని, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని ప్రశ్నించారు.



## హరిహర సుతుడు అయ్యప్ప సేవలో శ్రీరాములు అందెల

ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప- శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ గ్రామంలో శ్రీ రూప్ సింగ్ పదునెట్టాంబడి మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని.. చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్, శ్రీధర్ గౌడ్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం: కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం చెందడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమం నుండి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ప్రజా సేవకు అంకితమై పనిచేసిన పోటు ప్రసాద్‌ను కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొన్నారు."జీవితంలో పుట్టుక, మరణం సహజమైనవి, కానీ ప్రజల కోసం బ్రతకడం, ప్రజల కోసం ఆలోచించడం ఒక విప్లవకారుడికే సాధ్యం" అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, కార్మికులు, రైతుల కోసం నిరంతరం సేవలందిస్తూ కమ్యూనిస్టు ఉద్యమానికి పోటు ప్రసాద్ ఎనలేని శక్తినిచ్చారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు నాయకుల త్యాగస్ఫూర్తి ఇప్పటికీ పార్టీ కార్యకర్తలను నిరంతరం ప్రజల కోసం పనిచేయడానికి ప్రేరేపిస్తున్నదని వివరించారు.నివాళులు అర్పించిన వారు:సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఓ. యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రామకృష్ణ, ఆర్. యాదగిరి, బి. జంగయ్య, మండల కార్యదర్శి నర్రగిరి దత్తు నాయక్, కే. చందు యాదవ్, టి. నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు, ఆఫీస్ కార్యదర్శి సత్యనారాయణ నరసింహ, తదితరులు.

# కాంగ్రెస్ లో చేరిన కందుకూరు బీఆర్ఎస్ నాయకులు.

ఉద్యమకారులను గులాబీ నేతలు నట్టేట ముంచారు.హస్తం పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్.
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం
నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోకాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి పలువురు ఉద్యమకారులు హస్తం గూటికి చేరారు. వారికి మూడు రంగుల కండువాలు కప్పి పార్టీలోకి కిచ్చెన్న ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... యావత్ తెలంగాణ సమాజాన్ని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేధావులను సైతం నట్టేట ముంచి గద్దెనెక్కి... తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తమకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతారని ఆశాభావం వ్యక్తం చేశారు ఉద్యమకారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, నర్సింహాచారి సహా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన రమేష్ చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహ, బాషాగౌడ్, గడిగ రవి, జంగయ్య సహా పలువురు కండువాలు కప్పుకున్నారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా






బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు,తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డి. ఎస్. చౌహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని,ఇందులో భాగంగా రాష్ట్రంలో 8 వేల 196 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించగా ఇప్పటి వరకు 8 వేల 12కొనుగోలు కేంద్రాల ద్వారా 24 లక్షల 49 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులోదొడ్డురకం ధాన్యం 17 లక్షల 85 వేల మెట్రిక్ టన్నులు, సన్నరకం 6 లక్షల 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, ఇప్పటివరకు 3 లక్షల 95 వేల మంది రైతుల ఖాతాలలో 3 వేల 693 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలోసన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డుదారులకు, వసతిగృహాలు, గురుకులాలకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టనున్నందునఆ దిశగా సన్న రకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థంత్రాగునీరు, నీడ, ఇతర అన్ని మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు కొరత లేకుండా అందుబాటులోఉంచాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని,రైతులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వరి కోత సమయంలో హార్వెస్టర్ నిర్దిష్ట వేగంవినియోగించినట్లయితే అప్పుడే నాణ్యమైన ధాన్యం వస్తుందని, అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సన్నరకం ధాన్యానిబోనస్ చెల్లిస్తున్నందున వ్యవసాయ విస్తరణాధికారులు ధాన్యాన్ని గుర్తించి ధృవీకరణ పత్రం అందించడంలో జాగ్రత్తలువహించాలని, నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం తూకంలో తరుగు చేయకూడదని, ధాన్యం కొనుగోలు చేసిన సమయంలో సంబంధిత రైతుకు రశీదు జారీ చేయాలని, ధాన్యం కొనుగోలుజరిగిన వెంటనే ట్యాబ్లలో సంబంధిత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకుధాన్యాన్ని తరలించాలని తెలిపారు. ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు ఆలస్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని,రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలోరైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. మహబూబ్నగర్లో ఈ నెల 30న రైతు పండగ విజయోత్సవం లోగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసిఆయా రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు ప్రక్రియ పూర్తి చేసి వారి ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలుతీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లాల కలెక్టర్లుప్రతిరోజు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2024-25 సంవత్సరానికి గాను 3 లక్షల 68 వేల 140 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటి వరకు జిల్లాలో 2 వేల 325 మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 79 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసి 1 వేయి 972 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక అధికారిని నియమించాలని, నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే సంబంధిత వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించాలని, కొనుగోలు జరిగిన 3 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గణాంక అధికారి జి.సత్యం, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం లో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రైతులు లాభదాయక మిర్చి పంట వైపు దృష్టి సారించాలి 40 లక్షల రూపాయల పెట్టుబడితో మహిళా సంఘాల ద్వారా చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ముత్తారంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహిళా సంఘాలచే మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం) వారి సహకారంతో ముత్తారం లో మహిళా సంఘాల ద్వారా 40 లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు 20 లక్షల రూపాయలు ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం సంస్థ నుండి అందజేస్తారని, మరో 20 లక్షల రూపాయలు మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ తో యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడెడు, సీతంపేట గ్రామాలలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి పంట నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. మిర్చి యూనిట్ ఏర్పాటు ద్వారా రైతులను కూడా లాభసాటి పంటల దిశగా దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మిర్చి పంట పండించడం వల్ల రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉందని, మిర్చి యూనిట్ ఏర్పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు వారి నుంచి విడిచి పంట సాగుకు డైవర్ట్ అయ్యే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ,రైతులు పండించే పంటకు మంచి మార్కెట్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని, నిర్దిష్టమైన మిర్చి రకం పంట సాగు వల్ల రైతులకు అధిక లాభం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ ,జిల్లా ఉద్యానవన శాఖా అధికారి జగన్ మోహన్ రెడ్డి,ఏజిఎం నాబార్డ్ జయ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ కౌన్సిలర్ పదవికి బైరు మణికంఠ గౌడ్ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఎన్నికలలో సెంట్రల్ కౌన్సిలర్ పదవికి తెలంగాణ రాష్ట్రం నుంచి బరిలో నిలిచి భారీ మెజార్టీతో గెలిచిన చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధికి చెందిన బైరు మణికంఠ గౌడ్ ని బుధవారం రోజు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జాతీయ యువజన కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించిన కేఎల్ఆర్



జల్ పల్లి మున్సిపాలిటీలో కే ఎల్ ఆర్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో వ్యాపారవేత్త సకారం... నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కె ఎల్ ఆర్ పాల్గొన్నారు.మైనార్టీ నాయకులు జహంగీర్ ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీలో కిచ్చెన్న పర్యటించారు.గృహ ప్రవేశం సందర్భంగా దేవాతా మూర్తులకు పూజ చేశారు లక్ష్మారెడ్డి.అనంతరం కే ఎల్ ఆర్ సహా కాంగ్రెస్ నాయకులను ఘనంగా ఇంటి యజమాని సకారం సన్మానించారు.

## స్వామియే శరణం అయ్యప్ప

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి సేవలో లక్ష్మారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం హర్షగూడలో జరిగిన శ్రీ హరిహరసుతుడి అయ్యప్ప స్వామి పడిపూజలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.అయ్యప్ప నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.శబరిమలై వాసుడు, గురుస్వాముల దీవెనలు తీసుకున్నారు కేఎల్ఆర్.ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో కిచ్చెన్న

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్



అమీర్ పేటలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.దేవాధి దేవుడికి ప్రత్యేక పూజలు చేసి... మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ ఓటింగ్ కావాలని వేసిన పిల్ ను కొట్టివేసిన సుప్రీం కోర్టు... జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

భారతదేశ చట్ట సభలకు జరిగే ఎన్నికలలో ఈవీఎంలను రద్దుచేసి బ్యాలెట్ ఓటింగ్ ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్) ను కొట్టి వేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు విక్రమ్ నాథ్ , పి.బి.వరాలే తీర్పు ఇచ్చారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ కావాలని సుప్రీంకోర్టులో మత ప్రచారకుడు డాక్టర్ కె.ఎ పాల్ వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ ను విచారించిన న్యాయస్థానం, ఎన్నికలలో ఓటమి చెందిన వారు తప్పు పట్టడం మంచిది కాదని, ఎన్నికలలో గెలిచినప్పుడు ఉండని ఫిర్యాదులు, ఓడిపోతే మాత్రం ఈవీఎం లను ప్రశ్నించడం మంచిది కాదని తెలిపిందని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి,మహమూద్ అలీ

భారత రాష్ట్ర సమితి రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. పరిశీలకులు మాజీ హోం మంత్రి మహమూద్ అలీ గారు , మాజీ విద్యాశాఖ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ , అంజయ్య యాదవ్ , యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి , మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ ముఖీం, దీపామల్లేష్, చిలకమర్రి నర్సిహ్మ , దేశమోళ్ల ఆంజనేయులు, సాయిబాబా, పెద్దసంఖ్యలో అన్ని నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

## సంస్కృతికసారధికళాకారుల చే ప్రజా పాలన కళాయాత్ర

ప్రజా గొంతుక న్యుస్ / చౌటుప్పల్




ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, మరియు పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన కళాయాత్ర పేరుతో జిల్లావ్యాప్తంగా మొదటి సంవత్సర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ రకాల కళారూపాలచే ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం రోజు ఎల్లం బాయి కొయ్యలగూడెం డి నాగారం గ్రామాలలో కళయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మా పల్లె శంకర్ కళాబృందం రాచకొండ రంగన్న పాశం రాములు బోనాల నరేందర్ మైసూర్లో సురేష్ గుండెల లింగస్వామి యాట సంధ్య జ్యోతి సిస్టర్స్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో మందకృష్ణ మాదిగ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 27 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో జిఎంఆర్ ఏరినాల్లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహ మహోత్సవ వేడుకల్లో మందకృష్ణ మాదిగ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమేశ్వర్ మాదిగ ఎంఎస్పి నాయకులు మద్దిలేటి మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు రావు గల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ శంకర్రావు మాదిగ బక్కని రవి మాదిగ రమేష్ మాదిగ ఎర్ర కృష్ణ మాదిగ నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## నేడు మడక పాలకేంద్రం భవన ప్రారంభోత్సవం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం మడక గ్రామంలో కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద బండపై నిర్మించిన నూతన పాలకేంద్రం భవనాన్ని గురువారం పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ప్రారంభిస్తున్నారు. కరీంనగర్ డెయిరీ సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు మరియు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఈ సమావేశానికి గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు మరియు గ్రామస్తులు అందరూ హాజరై విజయవంతం చేయాలని మడక పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుడిపాటి కేశవరెడ్డి మరియు రాపోలు బాపురావు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు గత కొన్ని సంవత్సరాలుగా తాము పొదుపు చేసుకున్న సుమారు 5 లక్షల రూపాయలు వినియోగించి స్వయంగా నిర్మించుకున్న ఈ భవనం గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు.

కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లి., కరీంనగర్
(70 వేల పాడి రైతు కుటుంబాల సంస్థ)
కరీంనగర్ డెయిరీ

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదాలు ఇవ్వడం ఎంతో సంతోషాన్నిచ్చింది

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల్ దేవాలయంలో జరుగుచున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన భక్తులు పగుడాల దేవేందర్ రెడ్డి భవాని దంపతులు వారి కుమారులు శ్రీకాంత్ రెడ్డి, ఆకాశ రెడ్డి అయ్యప్ప స్వామి లకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు అన్న ప్రసాదం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఆనందంగా ఉందని తెలియజేశారు మా కుటుంబాన్ని అయ్యప్ప స్వామి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ గురు స్వాములు బొబ్బిల మురళి గురుస్వామి కామిశెట్టి శైలజ భాస్కర్ గురు స్వామి 18 వ వార్డు కౌన్సిలర్, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు స్వామి, ఆంజనేయులు స్వామి, సుఖ సుదర్శన్ స్వామి, రాజశేఖర్ రెడ్డి స్వామి, పెద్దగొనిరమేష్ స్వామి, శీను స్వామి, కందుల ఇందిర, గుర్రం వెంకటేశం, భీమిడి మోహన్ రెడ్డి, తిరందాసు జగన్నాథ్ గురుస్వామి, తూర్పాటి వెంకటేష్ స్వామి, గుండెబోయిన అంజయ్య స్వామి, గోషిక రాజేంద్ర స్వామి, దయాకర్ స్వామి, మచ్చ ఆంజనేయులు గురుస్వామి, పాశం కృష్ణస్వామి తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా డిఆర్ఓగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ.

జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఆర్ఓ భుజంగరావు.రి
ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)



శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,బుధవారం మెదక్ జిల్లా డిఆర్ఓగా నియామకమైన భుజంగరావు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డిఆర్ఓగా ప్రభుత్వం నియమించింది అని తెలిపారు రెవిన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు,బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓకి సంబంధిత అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## శివంపేట నూతన ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 27:



మెదక్ జిల్లా. శివంపేట మండల ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన మధుకర్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకుడు షేక్ అలీ, నూతనంగా విచ్చేసిన మధుకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నిఖిల్,వెంకటేష్,మల్లేష్ తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పర్యటన



వలిగొండ నవంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలో గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉదయం 10 గంటలకు సంగెం. గ్రామంలోని భీమ లింగం కత్వను జిల్లా కలెక్టర్ తో సందర్శిస్తారు 11:30 నిమిషాలకు వలిగొండ మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పక్కన మత్స్యాద్రి హాస్పిటల్ ప్రారంభిస్తారు మధ్యాహ్నం 12:30 లకు సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు

# ప్రజాపాలనలో పల్లెపల్లెకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు.

తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు. ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి) రామాయంపేట



మెదక్ జిల్లా రామాయం పేట్, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్ర, బుధవారం మెదక్ జిల్లా రామాయం పేట్, మున్సిపాలిటీ, దామరచెరువు, ధర్మారం, తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రజా పాలన కళాయాత్ర చేరుకోవడం జరిగింది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు టీం లీడర్ సిద్దులు తెలిపారు,సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలం గాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు నిర్వహించి,మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించి, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దిందని అన్నారు. దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం అందించే ఇంత మంచి సంక్షేమ పథకాలను ప్రజలంతా కూడా ఆదరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు, కారంగుల మాధవి ,శివొల్ల కృష్ణ, జింక దేవదాసు,సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య . టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ 55,000 కుటుంబాల పూర్తి

డేటా ఎంట్రీ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజాగొంతున్యూస్ (మెదక్ ప్రతినిధి)






బుధవారం రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో,ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు,సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులని అడిగి తెలుసుకున్నారు,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గారి ఆదేశాలను పాటిస్తూ తొందర కంటే పారదర్శక డేటా ఎంట్రీ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు, ఇప్పటివరకు జిల్లాలో సర్వే ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నామని, జిల్లాలో డేటా ఎంట్రీ 55,000 కుటుంబాలకు పూర్తయిందని తెలిపారు.ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేలో అందించిన సమగ్ర సమాచారాన్ని గోప్యతతో ట్రంకు బాక్సులో భద్రపరిచి ఎంపీడీవో ఆధ్వర్యంలో, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నట్లు తెలిపారు.ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమన్వయంతో డేటా ఎంట్రీ రాబోవు వారం రోజుల్లో తుది దశకు చేరుకుంటుందన్నారు,డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు,ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ రజని, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించరు కారణం సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్,వి.దయాకర్ రెడ్డి,జి.కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహాసభమహబూబ్నగర్ జిల్లాసర్వసభ్యసమావేశం

బీసీలు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చాటాలి బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాన పాటి ప్రదీప్ కుమార్ ప్రజా గొంతుక :షాద్ నగర్:




మహబూబ్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీ రామాలయంలో నిర్వహించిన ఈ బీసీ మహాసభ సర్వసభ్య సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముఖ్యాంశాలు:1. బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్:బీసీల సంక్షేమం బీసీల సంఘటితమవడం ద్వారా సాధ్యమని, కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహించి కాపాడాలని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని, రాజకీయ రంగంలో బీసీలకు బలమైన పునాది వేయాలని సూచించారు.2. బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్:తెలంగాణలో 126 బీసీ కులాలు కలిసికట్టుగా ముందుకు వస్తేనే తమ హక్కులను సాధించవచ్చని అన్నారు. రాజకీయ నాయకులు బీసీలను ఓటు బ్యాంకు అని మాత్రమే చూస్తున్నారని, కానీ వారి అభివృద్ధి కోసం పెద్దగా కృషి చేయడంలేదని విమర్శించారు. కులవృత్తులు పక్కకు పడిపోతున్నాయి, వాటి పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కమిటీ ఎన్నికలు:ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా: కుమ్మరి రామచంద్రయ్యప్రధాన కార్యదర్శిగా: దేవరకద్ర జనార్ధన్ బోయఉపాధ్యక్షులుగా: శివసాగర్, ఆంజనేయులుకార్యదర్శి: కూర రాజలింగం, ఉప్పల శ్రీనివాసులు, రమేష్సంయుక్త కార్యదర్శులుగా: సుబ్రహ్మణ్యం, గణేష్కోశాధికారి: నీలి విష్ణుకార్యనిర్వాహక కార్యదర్శులు: ప్రకాష్ గౌడ్, కళ్యాణి అంబదాస్ఇతర వ్యాఖ్యలు:వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, బీసీ నాయకులు పార్టీలలో ఎదిగినా, బీసీల అభివృద్ధికి పెద్దగా కృషి చేయడంలేదని విమర్శించారు. వారు బీసీలకు నిజంగా సేవ చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలని సూచించారు.పాల్గొన్న వారు:ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సిద్దీరామప్ప, సతీష్ బోయ, బ్రహ్మయ్య, అంబదాస్, పెంటయ్య యాదవ్, ప్రకాష్ చారు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం బీసీ ప్రజల సంక్షేమం కోసం సమగ్ర దిశగా చర్యలు తీసుకునే దిశగా ఒక కీలకమైన అడుగు అవుతుందని పాల్గొనేవారు అభిప్రాయపడ్డారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)





బుధవారం రామాయంపేట మండలం అక్కన్నపేట్ గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ రజనీతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు కొనుగోలు చేసిన 1,73,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీస్, ట్రక్ షీట్ జనరేట్, మిల్లర్స్ రసీదు పూర్తి చేసుకోవాలి అన్నారు. ట్యాబ్ ఎంట్రీలో అలసత్వం పనికిరాదని తెలిపారు. ఇవన్నీ పూర్తి చేసిన పక్షంలో.అప్పుడు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా త్వరితగతిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవ్వటం జరుగుతుందని, తెలిపారు.తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చిత్తశుద్ధితో వ్యవహరించి రైతులకు న్యాయం జరిగే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అదే విధంగా లారీలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేపట్టాలన్నారు,కలెక్టర్ వెంట తాసిల్దార్ రజని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

# పాఠశాల భవన సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవన సముదాయం ను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన గురుకుల పాఠశాల యాజమాన్యం.గురుకుల పాఠశాల స్థలదాత మద్ది నారాయణరెడ్డి విగ్రహంతో పాటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లభాయ్ పటేల్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.18.61 కోట్ల రూపాయల వ్యయంతో భవనాలు, 1 కోటి రూపాయల వ్యయం తో ఫర్నిచర్ తో కూడిన నూతన పాఠశాల భవన సముదాయాలను ప్రారంభించిన శాసనసభ్యులు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.బడి గుడి తో సమానమని పాఠశాలల్లో ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు పాటించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది దేశంలో నే సర్వేలు పాఠశాలకు ఉన్నతమైన చరిత్ర ఉందని అన్నారు.మద్ది నారాయణరెడ్డి తన గొప్ప మనసుతో 44 ఎకరాల స్థలం ఇచ్చి గొప్ప మనసు చాటు కున్నాడు.ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు దివంగత ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ మునుగోడు నియోజకవర్గంలో ఈ స్కూల్ ప్రారంభం కావడం మన అదృష్టంగా భావించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బహుశా భారతదేశం లోనే మొట్టమొదటి గురుకుల పాఠశాల సర్వేలు గురుకుల పాఠశాల ఎంతో మంది పేద విద్యార్థులు, కులాల మతాలకు అతీతంగా ఉండాలంటే విద్యా అనేది అవసరం.డబ్బు తో గౌరవం రాదు, విద్యతోనే వస్తుంది.చదువుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించొచ్చు రాజకీయ నాయకులు, కలెక్టర్లు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు కావచ్చు చదువు ఒక ఆయుధం దాన్ని ఎవరు దొంగలించలేరుచదువు అనే ఆయుధం తో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ అభివృద్ధిలో, సమాజంలో అన్ని రంగాల్లో ఈరోజు చదువుకున్న వ్యక్తులు రాణించగలుగుతారు డబ్బులు చాలా మంది సంపాదిస్తారు కానీ చదువుకున్న వ్యక్తికి ఉన్న గౌరవం ఉండదుకాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో విద్య కోసం కృషి చేస్తుంది ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపనలో భాగంగా మునుగోడు వద్ద 300 కోట్ల రూపాయల తో శంకుస్థాపన చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల కోసం విద్యార్థుల కోసం కార్పొరేట్ స్కూల్ లను తల దన్నెలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తాం సర్వేల్ పాఠశాల ఆవరణలో త్వరలోనే ఇంకో డార్మెటరీ హాల్ ను నిర్మిస్తా.పిల్లలందరూ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విద్యను కొనసాగించాలి.కొత్తగా నిర్మించబోయే దార్మెటరీ హాల్ ను ప్రత్యేకంగా నేనే డిజైన్ చేయించి శాశ్వతంగా నిలేచేలా చేస్తా.తల్లి తండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదే .సర్వేల్ పాఠశాలలో 1000 మంది విద్యార్థులు చదివేలా తీర్చిదిద్దాలి.మునుగోడు నియోజకవర్గంలో మండలానికి 5 పాఠశాలల చొప్పున 30 స్కూల్ లను నిర్మించేలా కృషి చేస్తా.పిల్లల ఆరోగ్యం ,ఆహారం విషయంలో తేడా రావొద్దనీ అన్నారు.

# జీవిత ఖైదు మరియు రూ.20,000/- జరిమానా జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్.

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిది)



బుధవారం రోజు మెదక్ జిల్లా ఎస్.పి శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్, మాట్లాడుతూ... టేక్మాల్ పోలిస్ స్టేషన్ పరిది పాల్వంచ గ్రామానికి చెందిన సావిత్రి తన భర్తతో విబెదాలతో తన భర్తను వదిలేసి మా గ్రామానికే చెందిన బర్ల రమణయ్య అనే వ్యక్తిని రెండవ వివాహం, చేసుకున్నానని నాకు మొదటి భర్తతో ఉండాగా ఒక పాప వర్షిని (03) ఉన్నదని ప్రస్తుతము తాను గర్భవతినని మా పాప ఆరోగ్యం బాగాలేక తేది:30.11.2021 నాడు టేక్మాల్ హాస్పటల్ కీ 10.30 గంటలకు చెకప్ కీ వేల్లినామని చెకప్ అయిన తర్వాత నా భర్త నన్ను వేరే బైక్ పై ఇంటికి పంపించినాడని అందాద 03.00 గంటలకు నా భర్త మా పాపను తన భుజాలపై ఎత్తుకుని వచ్చి చాపపై పడుకోబెట్టినాడని నేను పాపకు ఏమైందని అడగగా వర్షిని వాంతులు చేసుకుని చనిపోయిందని చెప్పినాడు, నేను వర్షిని కడుపు చూడగా కడుపు పై, మెడ చుట్టూ, వీపు పై కమిలిన గాయాలు ఉన్నాయి. గతంలో నా భర్త రమణయ్య వర్షిని తీవ్రంగా కొట్టేవాడు. రమణయ్యను చూడగానే బయపడేదని తనకు ఈ బిడ్డ పుట్టలేదని ఈర్శ్యతో నా బిడ్డ వర్షిని కొట్టి చంపినాడని కావున నా భర్త పై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి టేక్మల్ పోలీసు వారు కేసు నమోదు చేసి సాక్షాదారాలను కోర్ట్ కి నివేదించడమైనదని అన్నారు. పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి.పి లక్ష్మీ శారద గారు ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన నేరస్థుడు బర్ల రమణయ్య కు జీవిత ఖైదు మరియు రూ.20,000/- జరిమానా విదించినారని అన్నారు.నిందితుని వివరాలు బర్ల రమణయ్య %తా/శీ% నారాయణ, వయస్సు 27 సంవత్సరాలు, కులం: %బాజ%(మాల) %=/శీ% పాల్వంచ (%జ%) టేక్మాల్ (ఎం) జిల్లా: మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ. షేక్ ఫజల్ అహ్మద్ కేసు విచారణ అధికారులు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జార్జ్ సి.ఐ. అల్లాదుర్గ్ప్రస్తుత ఆఫీసర్ శ్రీమతి రేణుకా రెడ్డి సి.ఐ. అల్లాదుర్గ్కోర్ట్ లైజనింగ్ మరియు కానిస్టేబుళ్లు. 1).బి.విట్టల్ ఎస్.ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ,2) జి. మధు కోర్ట్ కానిస్టేబుల్. 3). పి.రవీందర్ గౌడ్ కానిస్టేబుల్.కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్. అభినందించారు.



# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం అమ్మండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులు వారు పండించిన ధాన్యాన్ని అమ్మి, రాష్ట్ర ప్రభుత్వం అందించే క్వింటాకి 500 రూపాయలు బోనస్ ని పొందాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ బాధ్యులు లంకా శ్రీనివాసరావు రైతులకు సూచించారు. బుధవారం దుమ్ముగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పిస్తూ దానితో పాటుగా 500 రూపాయలు బోనస్ అందించడం ఒక గొప్ప పథకమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్ట శివాజీ, తోటమల్ల సుధాకర్, లంకా రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు గత 15 రోజులుగా బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వారు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం రోజున బుగ్గ రామలింగేశ్వర స్వామిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ సామాజిక కార్యకర్త బుగ్గ రాములు తొర్పునూరి రమేష్ కోయిగూర బాబు స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ యొక్క ఉత్సవాలకు వివిధ ప్రదేశాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరైస్వామివారిని దర్శనం చేసుకుంటున్నారు.

# వింత జబ్బులతో వీధి కుక్కలు

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) నవంబర్ 28 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(చుంచుపల్లి )గత కొంత కాలం నుండి వీది కుక్కలలో శారీరకమార్పుతో పాటు వింత జబ్బులు ఏర్పడి అదేవిధంగా కుక్కలు అరిచేఅరుపుల్లో మార్పులు కనపడడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇలాంటి సంఘటన మండలంలోని పలు గ్రామాలలో వెలుగులోకి వస్తున్నాయి అంతేకాకుండా వీది కుక్కల స్వైర విహారం పలువురికి గాయలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు మండలంలోని త్రీ ఇంక్లైన్ ,ఫోర్ ఇంక్లైన్, ధన్బాద్ ,గౌతమ్ పూర్, రుద్రంపూర్ , పంచాయతీలోగత కొన్ని నెలల నుండి కుక్కలలోని పై చర్మంపొలుసులుగా ఊడిపోవడంతో పాటు చిన్న చిన్న గాయాలుగాఏర్పడి చూడడానికి వికారంగా కనిపించడంతో ప్రజలుభయాందోళనకు గురవుతున్నారు. ఈ కుక్కలు ప్రజలకుఏమైనా హాని చేస్తాయో ఏమోనని ప్రజలు హడలిపోతున్నారు.ఈ కుక్కలు ఒక వేళ కరిచినట్లయితే ఎలాంటి తీవ్రమైనజబ్బులను ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని మండల ప్రజలుఆవేదన చెందుతున్నారు. ఇటీవల చలనచిత్రంలో ఓ దేశానికి చెందిన ఒక విలన్ కుక్కలకుమానవాళికి ప్రాణాపాయం చెందేవిధంగా వైరస్ ను ఇంజెక్షన్రూపంలో ఇచ్చిన సంఘటన ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కుక్కలను చూస్తే గుర్తుకువస్తుందని ప్రజలు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికే చైనా దేశంలో పుట్టినకరోనా మహమ్మారి వైరస్ ప్రపంచాన్ని చుట్టి ప్రజలను భయబ్రాంతులకుం గురిచేసిందో అది మరవకముందే మరో పక్క ఈ వింత జబ్బుతో ఉన్న కుక్కలను చూస్తే మరోవైరస్ను కుక్కలపై ప్రయోగించి మానవాళికి ప్రాణహాని కలిగించే విధంగాచేస్తున్నారని ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు. ఏదేమైనా ఈ వింత జబ్బుతో ఉన్న కుక్కలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఇది ఎలాంటి జబ్బు మానవాళికి ఇబ్బంది కలిగించేదాలేదా అని సంబంధిత పశువైద్యాధికారులు మండల అధికారులు పంచాయతీ అధికారులు వెంటనే చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారుపశు వైద్యాధికారిని వివరణ కోరగా... జి ఆనందరావుపశువైద్యాధికారి చర్మ వ్యాధులు వచ్చిన వీధి కుక్కలు చాలా చోట్ల చూస్తూ ఉంటాం వాటికి చర్మం మీద పొక్కులు లాంటివి వచ్చినప్పుడే వాటికి ట్రీట్మెంట్ అందించాలి లేకపోతే ఆ వ్యాధి చర్మం అంతా పాకి ప్రాణం పోయే ప్రమాదం ఉందని అన్నారు ఆ చర్మ వ్యాధి అంటురోగం కాదని వీధి కుక్కలకు వైద్యం అందించేందుకు ప్రజల ముందుకు వచ్చి వైద్యం చేయించాలని కృషి చేయాలని కోరుతున్నాను

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

## చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న




ప్రజా గొంతుక/జనగామ నియోజకవర్గం గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, అది జనగామ డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం ,అంగన్వాడి భవన నిర్మాణం, గ్రామపంచాయతీ భవన నిర్మాణం, ఫారం పాండ్ , మట్టి కట్టలు, క్యాటెల్ షెడ్, వ్యవసాయ చెరువు పనులు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కొమ్మురి ప్రతాప్ రెడ్డి కృషి చేశారని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయిందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తామని చెప్పి నిర్మించలేకపోయిందని అన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి తోనే జనగామ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరంలోపే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. ఎన్నికలలో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను తెలంగాణలో అమలు చేసిందని ,ప్రతి పేదవారికి ఈ పథకాలు అందుతున్నాయని అన్నారు.

# రైతు విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం.

## - కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి.




ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట) ఈనెల 29,30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులను, రైతులను కోరారు. బుధవారం కొత్తపల్లి సొసైటీ హాలు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లోనే 72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ, అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. గత యాసంగిలో రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత డిసెంబర్లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు. ఉగాది నుంచి రేషన్ లో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర రైతాంగం పై ప్రత్యేక దృష్టి సాధిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహబూబ్నగర్ రైతు విజయోత్సవ సభకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా,మండల కిసాన్ సెల్ అధ్యక్షడు శ్రీకాంత్ రెడ్డి,మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్ సబ్,నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి,రమేష్ గౌడ్,సందీప్,ముజీభ్,యాదగిరి తదితరులు ఉన్నారు.